సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి..
www.suryaa.com
వైయస్ఆర్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా
సోమవారం 04 మార్చి 2024 పేజీలు 8

## పోలియో రెండు చుక్కలు చిన్నారుల జీవితానికి శ్రీరామరక్ష

### -ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పోలియో రెండు చుక్కలు చిన్నారుల జీవితానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదివారం పల్స్ పోలియో దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీరాములపేట అర్బన్ హెల్త్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన పోలియో చుక్కల కార్యక్రమంలో పాల్గొన్న ఆయన పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. అలాగే శ్రీరాములపేట పూర్ణ బ్యాంకు కోచింగ్ సెంటర్ దగ్గర ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, శ్రీరాములపేట ఆసుపత్రి నందు మున్సిపల్ చైర్మన్ లక్ష్మీదేవి, పాత బస్టాండ్ నందు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శశిభూషణ్ రెడ్డి, మున్సిపల్ ఆఫీస్ సెంటర్ నందు మున్సిపల్ కమీషనర్ రఘురామి రెడ్డి, పవర్ హౌస్ రోడ్ సెంటర్ నందు అర్బన్ వైద్యాధికారి డాక్టర్ ఇళయా రాణి, డాక్టర్ శివప్రసాద్ రెడ్డి, ఉర్దూ స్కూల్ సెంటర్ నందు డాక్టర్ నజీర్ బాష, వార్డ్ ల నందు వార్డ్ కౌన్సిలర్స్ పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ వైద్యాధికారుల భరత్ నారాయణ, మౌనిక, దినేష్, హిమబిందు, ఆలీమ్, పూజిత, కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, హెచ్ ఇ ఓ వెంకటరత్నం మరియు రూట్ సూపర్ వైజర్స్ పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాలో "జగన్" జోరు..

**నిన్న మొన్నటి వరకు ఒక విద్యా సంస్థల అధినేత గా,సాధారణ నాయకునిగా ఉన్న చమర్తి జగన్ రాజు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షులుగా తన మార్కు చూపిస్తున్నారు. ముఖ్యంగా రాజంపేట టిడిపి టికెట్ ఆశించి పనిచేసుకుపోతున్న ఆయన పని తీరు, పార్టీ పట్ల నిబద్ధత చూసి ఏకంగా అన్నమయ్య జిల్లా టిడిపి అధ్యక్షులు గా పార్టీ అధిష్టానం నియమించడం తో జగన్ రాజు అన్నమయ్య జిల్లా లో టీడీపీ నీ మెజారిటీ నియోజకవర్గాలలో గెలిపించెలా దూసుకుపోతున్నారు.**





**-టిడిపి జిల్లా అధ్యక్షులు గా పక్కా ప్రణాళికలు,,,**

**-అన్ని నియోజకవర్గాల నాయకులతో మమేకం,,,**

**-అన్నమయ్య జిల్లాలో మెజార్టీ సీట్లు గెలుచుకునేలా వ్యూహాలు,,,**

**-అధిష్టానం వద్ద ప్రత్యేక గుర్తింపు,,,**

**-ఇప్పటికే అనుకూలం గా పలు నియోజకవర్గాలు**

**-అన్నమయ్య టీడీపీ లో జగన్ రాజు మార్క్,,,**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**జగన్ రాజు ప్రస్తుతం ఈ పేరు రాజంపేట నియోజక వర్గం లోనే కాకుండా అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా మార్మోగుతోంది. రాజు విద్యా సంస్థల అధినేతగా ఆయన అందరికీ సుపరిచితమే అయినా, ఆయన యాక్టివ్ పాలిటిక్స్ లో వచ్చిన తర్వాత మాత్రం జగన్ రాజు అంటే ఎంటో చాలా మందికి అర్థం అయ్యింది. తమ విద్యాసంస్థ ద్వారా ఎంతో మంది పిల్లలను ఉచితంగా చదివించిన ఆయన రాజకీయాలలోనూ ఒకవైపు పేదలకు సహాయం చేస్తూనే, మరోవైపు కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటూ, క్రీడాకారులకు చేయూతనందిస్తూ, అన్నమయ్య జిల్లాలో ప్రతి నియోజకవర్గ నాయకులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, గ్రామీణ స్థాయిలోని ప్రతి నాయకుడిని కార్యకర్తలు

మిగతా 2లో

## కడప జిల్లాలో టెర్రరిస్ట్ ఆనవాళ్లు...



**-సహకరిస్తుంది ఎవరు?**

**-పునరావాసం కల్పించింది ఎవరు?**

**-మోస్ట్ వాంటెడ్ కి చిన్న గ్రామంలో షెల్టర్ ఎలా?**

**-మైదుకూరులో ఎన్ఐఏ సోదాలు,,**

**-టెర్రరిస్టు లింకులపై జిల్లాలో తీవ్ర కలకలం,,,**

**-పిఎఫ్ఐ సభ్యుడు సలీం ను మైదుకూరు సమీపంలో అదుపులోకి తీసుకున్న ఎన్ఐఏ అధికారులు,,**

**-సలీం పై రెండులక్షల రూపాయల రివార్డ్ ,,**

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** గత రెండు రోజుల క్రితం బెంగళూరు హొటల్లో చోటు చేసుకున్న బాంబు బ్లాస్ట్ శబ్దం బెంగళూరు చుట్టుపక్కలకు వినిపించిందా లేదో కానీ వాటి ఆనవాళు ,, అందుకు సంబంధించిన వారికి కడప

మిగతా 2లో

## ముగ్గురు మోసగాళ్ళ ఆట కట్టు,,,,

**-పదనాలుగున్నర లక్షలు స్వాధీనం చేసుకున్న పోలీసులు,,,**

**-తక్కువ రేటుకే బంగారం అంటూ బురిడీ,,,**

**-కేటుగాళ్లకు రిమాండ్,,,**



**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**అన్నమయ్య జిల్లాలో తక్కువ రేటుకే మేలిమి బంగారం ఇస్తామంటూ ఒక మహిళను మోసం చేసిన ముగ్గురు కేటుగాళ్ల కిలాడి వేషాలకు పోలీసులు అడ్డుకట్ట వేశారు.

రైల్వే కోడూరు నియోజవర్గం ఒబులవారిపల్లె లో చేకూరి రమణయ్య అనే వ్యక్తి వద్ద తక్కువ రేటుకి మేలిమి బంగారము ఇస్థామని ముగ్గురు మోసగాళ్ళు18 లక్షల రూపాయలతో పరారీ అయిన ఘటన కలకలం రేపింది. మోసపోయానని తెలిసి పోలీసులకు సమాచారం అందించిన బాధితునీ ఫిర్యాదు మేరకుముద్దాయిల కదలికల ఆధారంగా శనివారం నాడు పర్వతాల సురేంద్ర ,మాసం రెడ్డప్ప,ముంతల వెంకటేష్ అనే ముగ్గురిని రెడ్డిపల్లిచెరువు సమీపంలో ఓబులవారి పల్లె పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు

మిగతా 2లో

# అన్నమయ్య జిల్లాలో "జగన్" జోరు..

రాబోయే ఎన్నికలకు సిద్ధం చేస్తూ, ఎట్టి పరిస్థితుల్లోనూ అన్నమయ్య జిల్లాలో మెజార్టీ సీట్లలో టిడిపి విజయం సాధించిన పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారు. ప్రస్తుతం రాజంపేట అసెంబ్లీ సీటు ఆశిస్తున్న ఆయన పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా పనిచేస్తూ ముందుకెళ్తున్నారు. జగన్ రాజుకు రాజంపేట నియోజకవర్గం తో పాటు రాయచోటి నియోజకవర్గంలోనూ మంచి పట్టు ఉండడం, రాజు విద్యాసంస్థలు అన్నమయ్య జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో పనిచేస్తుండడం , ఆ విద్యాసంస్థల్లో పనిచేసి ప్రయోజనం పొందిన ప్రతి ఒక్కరు జగన్ రాజుకు మద్దతుగా నిలవడంతో ఆయన పని అన్నమయ్య జిల్లాలో సులువుతోంది. ఇప్పటికే అధిష్టానం వద్ద తన మార్కుతో, పనితీరుతో మంచి మార్కులు వేయించుకున్న ఆయన ఒకవేళ అన్నమయ్య జిల్లాలో టిడిపి మెజార్టీ సీట్లు సాధిస్తే మాత్రం రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం మెండుగా ఉంది .ఆర్థికంగాను , సామాజిక పరంగాను జగన్ రాజు బలవంతుడు కావడం,ఆయన పై వ్యతిరేకత లేకపోవడం రాజు కు కలిసి వచ్చే అంశం. రాజంపేట టీడీపీ అభ్యర్థిత్వం కోసం ప్రయత్నం చేస్తూనే,అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి ఉంటాను అని చెప్పడం ఆయనకు పార్టీ పై ఉన్న చిత్తశుద్ధి నీ తెలియజేస్తుంది.

**జగన్ రాజు వ్యూహం విజయవంతం అయ్యేనా?**

చమర్తి జగన్ రాజు జిల్లా టిడిపి అధ్యక్షులు అయిన తర్వాత జిల్లా లో టీడీపీ వైసిపి కి దీటుగా సమాధానం చెపుతుంది.ముఖ్యంగా టీడీపీ కి మూడు నాలుగు నియోజకవర్గాలలో గెలుపు అవకాశాలు అతి దగ్గరగా ఉండడం తో ఎంతో జాగ్రత్తగా టీడీపీ నాయకులకు,కార్యకర్తలకు ఆదేశాలు వెళ్తున్నాయి.టికెట్ల పంచాయతీ తేలితే మాత్రం ఈ సారి జగన్ రాజు సారథ్యం లో అన్నమయ్య జిల్లా లో టీడీపీ వైసిపి కి దీటుగా జవాబు చెప్పే అవకాశాలు మెండుగా ఉన్నాయి.రాజకీయం అంటే ఎత్తుకు పై ఎత్తు వేయడమే కాకుండా కార్యకర్తలకు ,నాయకులకు అండగా ఉంటే ఎలాంటి ఫలితాలు రాబట్టవచ్చొ జగన్ రాజు నీరుపించబోతున్నరు.చూడాలి వైసీపీ జగన్ జోరును అన్నమయ్య జిల్లా లో టీడీపీ జగన్ ఎలా అడ్డుకుంటారో,,,

# కడప జిల్లాలో టెర్రరిస్ట్ ఆనవాళ్లు...

జిల్లా మైదుకూరు నియోజవర్గంలోనీ ఒక గ్రామం లో స్థావరం ఏర్పాటు చేసుకున్న సంఘటన వెలుగు చూడటంతో ఒక్కసారిగా కడప జిల్లాలో కలకలం రేగింది. ఆదివారం ఎన్ఐఏ అధికారులు మైదుకూరు మండలం చెర్లోపల్లి వద్ద పీఎఫ్ఐ సభ్యుడు సలీం అదుపులోకి తీసుకోవడంతో ఒక్కసారిగా మైదుకూరు ప్రాంతంలో అలజడి రేగింది. బెంగళూరు బ్లాస్ట్ లో అనుమానితులుగా ఉన్న సలీం పై ఇప్పటికే రెండు లక్షల రివార్డు ఉందంటే మరి అతని నేరచరిత్ర ఏంటో అర్థం చేసుకోవచ్చు. అసలు సలీం మైదుకూరు కు ఎలా వచ్చాడు, ఎవరు పంపించారు, ఎందుకు చెర్లోపల్లి గ్రామంలోని ఒక మసీదులో తలదాచుకున్నాడు, అసలు జెసిబి ఓనర్ కు ఎవరు ఫోన్ చేసి ఇక్కడ ఉంచుకోమన్నారో అనే తీరులో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కడప జిల్లాలో టెర్రరిస్ట్ లింకులపై పోలీసు అధికారులు సమగ్ర విచారణ జరుపుతుండడంతో జిల్లా ప్రజలలో ఒక విధమైన భయభ్రాంతులను చోటుచేసుకున్నాయి. అసలు రెండు లక్షలు రివార్డులు ఉన్న వ్యక్తి ఎలా ఇంత సులభంగా ఒక గ్రామంలో తలదాచుకున్నాడో అని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఎన్ఐఏ అధికారులు టెర్రరిస్ట్ లింకులను చేదించేందుకు ముమ్మరంగా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఏది ఏమైనా మైదుకూరు ప్రాంతంలో బాంబ్ బ్లాస్ట్ అనుమానితుడు, మోస్ట్ వాంటెడ్ సలీం పట్టు పడటంతో కడప జిల్లా వ్యాప్తంగా పోలీసులు అప్రమత్తమయ్యారు.

## ముగ్గురు మోసగాళ్ళ ఆట కట్టు,,,,

చేసిన వారి నుండి పదనాలుగున్నర లక్షల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు రాజంపేటలో జరిగినమీడియా సమావేశంలో రాజంపేట డీఎస్పీ వి.యన్. కె చైతన్య నిందితులను మీడియా ఎదుట హాజరు పరిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రకరకాల మోసాలతో అమాయకులను దోచుకుంటారని, కావున తక్కువ రేట్ కె బంగారం వస్తువులు వస్తాయని ఆశపడడం తప్పని, అలాగే అపరిచిత వ్యక్తులను, అపరిచితులతో పరిచయాలను కొనసాగించవద్దని, అత్యాశకు పోతే నష్టపోవడం తప్పదని ఆయన తెలియజేశారు. ఎంతో చాకచక్యంగా ముగ్గురు నిందితులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేసిన ఓబులవారిపల్లి పోలీసులను ఆయన అభినందించారు. అనంతరం ముద్దాయిలను రిమాండ్ కు తరలించారు.

# పోలియో చుక్కలతో అంగ వైకల్యం దూరం

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ పోలియో చుక్కలతో అంగ వైకల్యం దూరం అవుతుందని, 0-5 సం. ల పిల్లలందరికి పోలియో చుక్కలను వేయించాలని మెడికల్ ఆఫీసర్ డా.దినేష్ బాబు, కంటి వైద్యులు డా. ఎమ్ ఎస్ తేజ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ప్రొద్దుటూరు లోని నందిని క్లాత్ మార్కెట్ వద్ద పోలియో కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ భారతదేశం పోలియో రహిత దేశం అయినప్పటికి ప్రపంచంలో కొన్ని దేశాలలో పోలియో ఉంది కాబట్టి పోలియో తిరిగి రాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ చర్య తీస్కుంటూ ప్రతిసారి పోలియో చుక్కలను పిల్లలకు వేయించాలని తద్వారా దేశంలో పోలియో రాకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు నాగ జ్యోతి, శోభారాణి జనవిజ్ఞాన వేదిక నాయకులు మురుకూటి సూర్యనారాయణ రెడ్డి, తవ్వా సురేష్, రాజేష్, మాబువల్లి,డా.



కుముద, మహిత, సయ్యద్, కో ఆర్డినేటర్స్ భరత్, నిఖిల్ తేజేష్ , అక్షయ, సాయి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారుల క్షేమం కోసం పోలియో చుక్కలు,,,

పుల్లంపేట, మేజర్ న్యూస్ చిన్నారుల క్షేమం కోసమే ప్రభుత్వం పోలియో చుక్కలు వేయిస్తుందని, భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పుల్లంపేట వైస్ ఎంపీపీ జయశంకర్ తెలియజేశారు. ఆదివారం పుల్లంపేట మండలం ఏర్పాటుచేసిన పోలియో చుక్కల కార్యక్రమానికి ఆయన హాజరై చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు పోలియో చుక్కలు చిన్నారుల భవిష్యత్తుకు మాటలు వేస్తుందని, భవిష్యత్తులో చిన్నారులు వేసే ప్రతి అడుగు చక్కగా పడాలంటే చిన్న వయసులోనే పోలియో చుక్కలు ప్రతి చిన్నారికి వేయించాలని ఆయన తెలియజేశారు. ఇప్పటికే దేశంలో పోలియో అనే మాట చాలా వరకు తగ్గిపోయిందని భవిష్యత్తులో అసలు పోలియో అని వ్యాధి దేశంలో లేకుండా చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని, తల్లిదండ్రులు తమ చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని వారు తెలియజేశారు.




# మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షిద్దాం




ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ స్థానిక నెహ్రూరోడ్డులోని శ్రీ వేదవ్యాస డిగ్రీ కాలేజి ఎన్.ఎస్.ఎస్-1 యూనిట్ ఆధ్వర్యంలో రెండవ రోజు పెద్దశెట్టిపల్లె గ్రామములో విద్యార్థిని, విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్. నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. అలాగే కళాశాల ప్రెసిడెంటు జి. సుదర్శన రెడ్డి మాట్లాడుతూ మానవ మనుగడ వృక్షాలతోనే ఆధారపడి వుందని, వృక్షాలను మనము రక్షిస్తే అవి మానవ మనుగడను రక్షిస్తాయని తెలిపారు. అలాగే ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ వి. రామలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమములో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు కె. నాగరాజ,ఎస్.పి. యాసిన్ మరియు విద్యార్థిని ,విద్యార్థులు పాల్గొన్నారు.

# సమీకృత వైద్య విధానం సరికాదు- ఐఎంఏ ప్రతినిధులు



పొద్దుటూరు, మేజర్ న్యూస్: సమీకృత వైద్య విధానం సరికాదని ఐఎంఏ ప్రతినిధులు తెలిపారు. ఆదివారం పట్టణ సమీపంలోని డాక్టర్ త్యాగరాజరెడ్డి కళ్యాణ మండపం నందు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జోన్ 3 ప్రాంతీయ వార్షిక సమావేశం ఐఎంఏ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ జి వి జి మహేష్, హరీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఐఎంఏ ప్రతినిధులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమీకృత వైద్య విధానం పేరు మీద అన్ని రకాల వైద్యాలను కలిపే యోచనలో వుందని, ఇది సరైన విధానం కాదన్నారు. ఐఎంఏ అనేది ఒక దేశవ్యాప్త సంస్థ అని, 1764 శాఖలతో దాదాపు 4 లక్షల మంది డాక్టర్లు సభ్యులుగా వున్నారని వివరించారు. ప్రజలు వారి వైద్యానికి 67 శాతం ఖర్చు బరాయిస్తుంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కేవలం 37 శాతమే బరాయిస్తున్నాయని తెలిపారు. అందరికి సమాన వైద్యమే ఐఎంఏ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఐఎంఏ ప్రతినిధులు, ఐఎంఏ ప్రొద్దుటూరు డాక్టర్లు పాల్గొన్నారు.

## అన్న దాన కార్యక్రమం



ప్రొద్దుటూరు, అర్బన్ మేజర్ న్యూస్: పదిమందికి సహాయం చేయడం లోనే తనకు ఆనందం వుంటుందని రాష్ట్ర బిసి ఉపాధ్యక్షులు , సీమాంధ్ర బిసి సంక్షేమ సంఘము ప్రొద్దుటూరు శ్రీ కృష్ణాలయం ఛైర్మన్, జిల్లా షూటింగ్ బాల్ కమిటీ ఛైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ తెలిపారు.స్థానిక కొర్రపాడు రోడ్డు పాత బస్ స్టాండ్ వద్ద ఆయన ఆధ్వర్యంలో దాదాపు 850 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా రాజగోపాల్ యాదవ్ మాట్లాడుతూ ధనం ఎంత సంపాదించిన ప్రజలలో గుర్తింపు రాదని, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తేనే ప్రజలు మనను గుర్తుంచుకుంటారని వివరించారు. గత 2 సంవత్సరాలు గా తాను ప్రతి శనివారం, పౌర్ణమి రోజు అన్నదానం నిర్వహిస్తూ ప్రొద్దుటూరు పట్టణానికి వివిధ రకాల పనుల నిమిత్తం వచ్చే పేదవారికి సమయానికి ఆహారం అందిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సహజరాజయోగాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: సహజరాజయోగాన్ని ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఓంశాంతిభవన్ నిర్వాహకురాలు బి. కె. శాంతా తెలిపారు. ప్రజాపిత బ్రహ్మాకుమారి ఈశ్వరియ విశ్వ విద్యాలయం స్థాపించబడి 88 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అంతర్జాతీయ వ్యాప్తంగ నెలకొన్న అన్ని ఓంశాంతి సేవా కేంద్రాలలో 88వ త్రిమూర్తి శివజయంతి మహోత్సవంగా నిర్వహించుకుంటున్న సందర్భంగా ఆదివారం స్థానిక విజయనగరం వీధిలోని ఓంశాంతి భవనంలో ఏర్పాటు చేసిన 88వ త్రిమూర్తి శివజయంతి కార్యక్రమంలో పసుపు కురకుయ వర్ణమిలితమైన శివపరమాత్మని పతాకలను ఎగురవేసి, జ్యోతి ప్రజ్వలనతో శివలింగాన్ని అలంకరించి ప్రత్యేక ధ్యానం చేశారు. ఈసందర్భంగా బి. కె. శాంత మాట్లాడుతూ సర్వధర్మాల వారు ఆరాధించే జ్యోతి స్వరూప పరమేశ్వరుడు అజన్మ, అభోక్త, అయూనిజ, అహింసకుడు, సత్యం, శివం, సుందరుడు అని, వారిని త్రికరణ శుద్ధిగా స్మరించినపుడే సకల పాపాలు హరింపబడతాయన్నారు. సనాతన గృహస్థ ధర్మానికి చెందిన సహజరాజయోగాన్ని మనిషి ఆచరించడం వల్ల కుటుంబంలోనిసంబందాలు – బాంధవ్యాలుగా సత్సంబందాలుగా మరింత బలపడతాయన్నారు. దైనందిన జీవనంలో నానాటికి పెరుగుతున్న మానసిక ఒత్తిడి, సర్వ మానసిక రుగ్మతలు, అరిషడ్వర్గాలను జయించి మహాస్థైర్యాన్ని మానసిక ప్రూలను పొందేందుకు రాజయోగ సాధనే మనిషికి దివ్యఔషధంలా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మా కుమారీలు పాల్గొన్నారు.

# 17వ రోజు ఎన్నికల ప్రచార హెూరు

### వైసీపీ కే ప్రజా మద్దతుు-

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని18వ వార్డులో 17వ రోజు ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయం 7 గంటలకే ప్రచారం ప్రారంభం కాగా, ఎమ్మెల్యే రాచమల్లు కు, ఆయన సతీమణి రాచమల్లు రమాదేవికి 18వ వార్డు కౌన్సిలర్ వెల్లాల మొహమ్మద్ గౌస్ వైయస్ఆర్సీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఘన స్వాగతం పలికారు. ప్రతి గడప నుండి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. ఎమ్మెల్యే రాచమల్లు 18వ వార్డు అభివృద్ధికి విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ కనపరచడంతో పాటు, ప్రతి ఇంటికి జగనన్న సంక్షేమ పథకాలు చేరడంతో, స్థానిక నాయకత్వం అందుబాటులో ఉన్న తీరును చూసి ప్రజలు తిరిగి వైసీపీ వైపే మొగ్గు చూపడం విశేషం. ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనన్న ను ముఖ్యమంత్రి  చేసుకోవాలని, కావున ప్రజలంతా రానున్న ఎన్నికలలో తనను ఎమ్మెల్యేగా, జగన్ ను సీఎంగా గెలిపించాలని కోరారు. ప్రతి ఇంటికి సంక్షేమం, ప్రతి వార్డులో అభివృద్ధి వైసీపీ హయాంలో జరిగితేనే ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్సీపిఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, వైసీపీ పట్టణాధ్యక్షులు కామిశెట్టి బాబు, మహిళా అధ్యక్షురాలు కోనేటి సునంద, కౌన్సిలర్లు జిలానీ బాష, గరిశపాటి లక్ష్మిదేవి, వైసీపీ నాయకులు పాతకోట బలరామిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం గారు స్పందించండి





కడప సిటీ మేజర్ న్యూస్ పాదయాత్ర సమయంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ కు గెజిటెడ్ హెూదా ఇస్తామన్న హామీని నెరవేర్చాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నంద్యాల రాజశేఖర్ తెలిపారు .ఆదివారం పశుసంవర్ధక శాఖ ఆఫీసు నందు జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ఆయన మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ నందు ఐదో క్యాడర్ అయినటువంటి వెటర్నరీ  లైవ్ స్టాక్ ఆఫీసర్ పోస్టులు రాష్ట్రవ్యాప్తంగా 300 పోస్టులు ఉన్నవి ఇదే శాఖలోని ఎన్జీవో కేడర్ జూనియర్ అసిస్టెంట్ నుంచి ప్రమోషన్ పోస్టుగా గజిటేడ్ క్యాడర్ అయినటువంటి గజిటేడ్ ఆఫీసు మేనేజర్ పోస్టును ఇస్తున్నారు ఇది పశుసంవర్ధక శాఖలో పనిచేస్తున్న 60 వేల ఉద్యోగుల యొక్క ఆకాంక్ష నెరవేర్చాలని, శాఖ ఉద్యోగులకు సమాజంలో గౌరవం మాత్రమే కోరుకున్నారని ఈ గజిటెడ్ పోస్టుకు ఒక రూపాయి కూడా ప్రభుత్వానికి ఖర్చు కాదని తెలుపుతూ శాఖలో పనిచేస్తున్న అనిమల్ హస్బండ్రీ అసిస్టెంట్, వెటర్నరీ అసిస్టెంట్, లైవ్ స్టాక్ అసిస్టెంట్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్స్, వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ ల రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాల అరవై వేల మంది యొక్క ఆకాంక్షల నెరవేర్చాలని మరియు పాదయాత్రలో ఇచ్చిన హామీని నెరవేర్చాలని కోరుకుంటున్నాము ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎస్ చాంద్ బాషా, అన్నమయ్య జిల్లా చైర్మన్ జయప్రకాష్, జిల్లా కార్యదర్శి జూనియర్ వెటనర్ ఆఫీసర్స్ మరియు వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్స్ సంఘం సదా శివయ్య లైవ్ స్టాక్ అసిస్టెంట్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటసుబ్బయ్య కార్యదర్శి సాల్మన్ రాజ్ వెటర్నరీ అసిస్టెంట్ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు జైపాల్ కార్యదర్శి అశోక్ తదితరులు పాల్గొన్నారు

## వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో చుక్కలు  కార్యక్రమాన్ని ప్రారంభించిన వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ

### మండలం వ్యాప్తంగా 3154 మంది చిన్నారులకు పల్స్ పోలియో చుక్కలు



వేముల మేజర్ న్యూస్ ::ు వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పల్స్ పోలియో చుక్కలు  కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 7 గంటలకు వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ప్రారంబించారు.ఈ కార్యక్రమాన్ని వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు శరణ్య, ఆఫ్రిన్ అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం కి వేముల ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ ముఖ్య అతిథులుగా విచ్చేసారు.అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద చిన్న పిల్లలకి పల్స్ పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ మాట్లాడుతూ
నిండు జీవితానికి రెండు చుక్కలు అని, పోలియో రహిత సమాజం మన ధ్యేయం అని,కావున ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలకు ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు తప్ప కుండా వేయించు కోవాలి అని అన్నారు.ఎవరైన పోలియో చుక్కలు వేయించ కుంటే నేడు రేపు, అనగా సోమ మంగళ వారం నాడు సిబ్బంది ఇంటి ఇంటికి వచ్చి పోలియో చుక్కలు వేస్తారు అని
వేముల మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు చల్లా గంగా దేవి వెంకట నారాయణ పేర్కొన్నారు.  కేవలం రెండు చుక్కల తో అంగవైకల్యం ను అధిగమించేందుకు సరైన మార్గం పోలియో చుక్కలు అని,ఆదివారం నాడు మండల వ్యాప్తంగా 16 గ్రామపంచాయతీ పరిధిలో 32 బూతులు ఏర్పాట్లు చేశామని,దాదాపు 130 మంది సిబ్బందితో మండలంలోని ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు దాదాపు 3154 మంది చిన్న పిల్లలకి పోలియో చుక్కలు వేసి నట్లు ఏర్పాట్లు  డాక్టర్ శరణ్య, ఆఫ్రీన్  పేర్కొన్నారు. సోమ మంగళవారాల్లో ప్రతి ఇంటికి ఆరోగ్య కార్యకర్తలు వైద్య సిబ్బంది వెళ్లి పోలియో చుక్కలు వేయించుకోని ,వారిని గుర్తించి పోలియో చుక్కలు వేస్తారని సూచించారు, ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో కో ఆప్షన్ సభ్యులు మండి మా పీరా,వేముల సర్పంచ్ నాగప్పా సిబ్బంది పాల్గొన్నారు.

## పోలియో రహిత సమ సమాజాన్ని నిర్మిద్దాం ఎంపీటీసీ మధుబాబు



రాజంపేట టౌన్ మేజర్ న్యూస్‌లి పోలియో రహిత సమ సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కే బోయినపల్లి, మదన గోపాలపురం ఎంపీటీసీ మధుబాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని ఎంజీపురం గ్రామపంచాయతీలోని సిడి కాలిని వద్ద పల్స్ పోలియో కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు ఎంతో అవసరం అన్నారు. ప్రభుత్వం ప్రతిఏటా పోలియో రహితంగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో వైద్య ఆరోగ్య శాఖ ద్వారా సంవత్సరానికి రెండుసార్లు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. 0 నుండి 5 సంవత్సరాలు లోపు పిల్లలందరికీ తల్లిదండ్రులు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు విశ్వనాథరాజు,అంగన్వాడి టీచర్ చాందిని, ఏఎన్ఎం అరుణ,ఆశా వర్కర్ సావిత్రి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### లింగాల మండల వ్యాప్తంగా ఆదివారం పల్స్ పోలియో నిర్వహించారు





లింగాల మేజర్ న్యూస్ :- లింగాల మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలోనూ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమంనిర్వహించారు. డాక్టర్ సుభాషిని మాట్లాడుతూ ఐదు సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఉన్నారు. అలాగే

ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం నందు మండల పరిధిలోని మొత్తం 32 పోలియో కేంద్రాలు మరియు మొబైల్ టీం ద్వారా 5 సం' లోపు 3804 పిల్లల కు గాను 3744 మందికి పోలియో చుక్కలు వేసి 98 % సాధించాము . మిగిలిన వారికి రేపు మరియు ఎల్లుండి ఇంటింటికీ వెళ్లి పోలియో చుక్కలు వేస్తారని డాక్టర్ సుభాషిని తెలియ జేయడమైనది.పోలియో చుక్కలు వేయిద్దాం, పోలియో రహిత సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు.నిండు జీవితానికి రెండు చుక్కలు వేయించాలని అన్నారు మార్చి 3వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగిందన్నారు.

# పోలియో రహిత సమాజం ప్రతి ఒక్కరి బాధ్యత,,,

### 5 సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలను వేయించాలి.

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా



కడప టౌన్ , మేజర్ న్యూస్: పోలియో రహిత భారతదేశ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి యస్ బి అంజాద్ బాషా పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నకాష్ వీధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ లో పోలియో చుక్కల ప్రారంభ కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజాద్ బాషా చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోలియో రహిత భారతదేశ నిర్మాణం కోసం గత కొన్ని సంవత్సరాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు "0" నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ పోలియో చుక్కలు వేస్తూ పోలియో రహిత నిర్మాణం చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగానే కడప నగరంలో కూడా పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఇవాళ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రతి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేసుకుంటున్నామని 0 నుండి 5 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ తమకు దగ్గరలోని పోలియో కేంద్రానికి వెళ్లి పోలియో చుక్కలను వేయించుకో వలసిందిగా కోరారు. ఈ పోలియో చుక్కల కార్యక్రమం నిరంతరం కొన్ని సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. గత 3, 4 సంవత్సరాలుగా భారత దేశ వ్యాప్తంగా ఎక్కడ కూడా పోలియో కేసులు నమోదు కాలేదని, ఈ పోలియో కార్యక్రమాన్ని నిరంతరంగా కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మన దేశానికి సరిహద్దు దేశాలైన ఆఫ్ఘనిస్తాన్ , పాకిస్తాన్ గాని ఇతర దేశాల్లో పోలియో కేసులు నమోదు కావడం వల్ల ఆ వైరస్ వ్యాప్తి చెందకుండా ఉండే ఆలోచనలో భాగంగానే భారత ప్రభుత్వం పోలియో చుక్కల కార్యక్రమం కొనసాగించడం జరుగుతోందన్నారు. మన ఖచ్చితంగా ప్రతి ఒక్కరూ తమ "5" సంవత్సరాల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించుకో వలసిందిగా విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో కూడా ఈ వైరస్ నివారణలో భాగంగా ఇతర దేశాల నుండి మన దేశానికి రాకుండా కాపాడాల్సిన బాధ్యత మనందరి పై కూడా ఉందని అన్నారు. ఇందుకు ప్రజలందరూ సహకరించాలని అన్నారు.తొలుత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్బి అంజాద్ బాషా చిన్నారులకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించారు. తదనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి తోపాటు డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ నాగరాజు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నాగరాజు, డాక్టర్ ఉమామహేశ్వరరావు, నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, తోట కృష్ణ, పెద్దిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి





### జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు,,

కడప, కలెక్టరేట్ రానున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థులందరూ ఎన్నికల నియమావళిని పాటించడంతో పాటు ఎన్నికల వ్యయాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు అన్నారు.ఆదివారం కలెక్టరేట్ లోని స్పందన హాలులో త్వరలో జరగనున్న సాధారణ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోటీ చేసే అభ్యర్యులు ఎన్నికల వ్యయం పై నిర్వహించే రికార్డులు, అక్కౌంట్స్, ఎంసీసీ, ఎంసీఎంసి, సువిధ, సి-విజిల్ లాంటి వివిధ ఐటి అప్లికేషన్స్ పై రాజకీయపార్టీల ప్రతినిధులకు శిక్షణా కార్యక్రమం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు ఇచ్చారు. కలెక్టర్ తో పాటు జేసి గణేష్ కుమార్, నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్వో గంగాధర్ గౌడ్ లు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మేరకు ఎంపీ కు పోటీ చేయు అభ్యర్థి రూ.95 లక్షలు, ఎమ్మెల్యే కు రూ.40 లక్షల ఖర్చు మించరాదు అన్నారు. అభ్యర్థి నామినేషన్ దాఖలు చేసే రోజు కంటే ముందుగానే సెపరేట్ గా ఒక బ్యాంక్ ఖాతాను ఓపెన్ చేయాలన్నారు. నామినేషన్ వేసిన రోజు నుండి డేట్ ఆఫ్ డిక్లరేషన్ వరకు తన ఎన్నికల ఖర్చును సంబంధిత రిజిష్టర్ నందు నమోదు చేసి నిర్ణీత సమయంలో వ్యయ అధికారులకు చూపించాలన్నారు. ఎన్నికల అధికారులు అభ్యర్థుల ఖర్చు పై షాడో రిజిష్టర్లను నిర్వహిస్తుంటారని తెలిపారు.

అభ్యర్థి తన నామినేషన్ పత్రాలను క్షున్నంగా చదివి జాగ్రత్తగా పూరించాలన్నారు. ప్రచారానికి స్టార్ క్యాంపెనర్లు వచ్చేటట్లు ఉంటే ముందుగానే సీఈఓ నుండి అనుమతి తీసుకోవాలన్నారు. నామినేషన్ దాఖలు చేసిన రోజు నుండి అభ్యర్థి ప్రచారానికి అవసరమైన అనుమతులను సువిధ యాప్ లో అప్లోడ్ చేసి అనుమతులను పొందాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను చేయాలనుకుంటే సి-విజిల్ యాప్ ద్వారా చేయాలన్నారు.

అభ్యర్థులు తమ సోషల్ మీడియా ఐడి లను ఇవ్వాలన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకునే అభ్యర్థులు సంబంధిత ప్రకటనలపై మూడు రోజుల ముందుగానే ఎంసీఎంసి (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) ద్వారా అనుమతి తీసుకోవాలన్నారు. వార్తా పత్రికలలో వచ్చే అభ్యర్థుల ప్రకటనలు, చెల్లిపు వార్తలను ఎన్నికల నియమావళి మేరకు ఎంసీఎంసి పరిశీలించి రేట్ కార్డ్ ఆధారంగా ఖర్చు లెక్కించి అభ్యర్థుల ఎన్నికల ఖర్చు ఖాతాకు జమచేసేందుకు సంబంధిత ఆర్వోలకు పంపిబడుతుందన్నారు.

ఇతర నేతలను విమర్శించే ప్రకటనలు, కుల, మత పరంగా దాడులను ప్రోత్సహించే ప్రకటనలు, అసభ్యకరమైన, పరువు నష్టం కలిగించేవిధంగా, హింసను ప్రేరేపించే విధంగా, న్యాయ వ్యవస్థ ధిక్కారం క్రింద వచ్చే విషయాలు, తదితర అంశాల ప్రకటనలను చేయరాదన్నారు. అలాగే దేవాలయాలు, మసీదులు,చర్చీలు, గురుద్వారాలు.. ఇతర ప్రార్థనా స్థలాలు, మతపర సూక్తుల గుర్తులు, ఫోటోలు, నినాదాలు, పోస్టర్లు తదితరాలను తమ రాజకీయ ప్రకటనలందు ఉపయోగించరాదని, అలాగే అక్కడ ఎలాంటి ప్రచారం చేయరాదన్నారు. కుల,మత పరంగా ఓట్లు అడగరాదన్నారు. రానున్న ఎన్నికలను పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు మనమందరం కృషి చేద్దాం అన్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సంబంధిత అధికారులు క్షున్నంగా హాజరైన రాజకీయ పార్టీల ప్రతినిధులకు శిక్షణ ఇచ్చారుఈ కార్యక్రమంలో ఎంసీసీ నోడల్ అధికారి నందన్, జిల్లా మాస్టర్ ట్రైనర్లు మెప్మా పిడి సురేష్ రెడ్డి, డివిజినల్ కోపరేటివ్ అధికారి శివప్రసాద్, ఎంసీఎంసి మెంబెర్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి, సభ్యులు గుర్రప్ప తో పాటు రాజకీయ పార్టీలనుండి... వైసిపి నుండి హరి, సునీల్, కోదండరాం, జోహార్, వంశీ, కరుణాకర్ రెడ్డి, నాగార్జున, సుధీర్, టిడిపి నుండి వాసు,హరి ప్రసాద్, బీజేపీ నుండి లక్ష్మణ రావు,రాంప్రసాద్ రెడ్డి, కాంగ్రెస్ నుండి ప్రసాద్, బీఎస్పీ నుండి దానం,గుర్రప్ప, సీపీఎం నుండి చంద్ర శేఖర్,మనోహర్, ఆప్ నుండి శ్రీనివాసులు, తిరుమల రెడ్డి, తదితరులు, వారి వారి పార్టీల నుండి ఐటీ టీమ్స్, తదితరులు హాజరయ్యారు.

## యాదవులకు ఉన్నత పదవులు ఇచ్చింది వైసీపీ నే ఘనంగా జరిగిన జమ్మలమడుగు నియోజకవర్గ వైసిపి యాదవుల ఆత్మీయ మహాసభ



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: యాదవులకు ఉన్నత పదవులు ఇచ్చింది వైసీపీ నే అని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు.

జమ్మలమడుగు లోని ఎస్.వి. ఫంక్షన్ హోల్ నందు జమ్మలమడుగు ఎమ్మెల్యే మూలె సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలోఎమ్మెల్సీ రమేష్ యాదవ్ సభాధ్యక్షులుగా జమ్మలమడుగు నియోజకవర్గ వైసిపి యాదవుల ఆత్మీయ మహాసభ ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపి వై.యస్. అవినాష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు కడప మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ పి. బాలయ్య, కొప్పల శివ యాదవ్, బంగారు నాగయ్య యాదవ్, వైయస్ఆర్ జిల్లా లోని వైసీపీ ముఖ్య నాయకులు, యాదవ ప్రముఖులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ మాట్లాడుతూ తనకు ఎమ్మెల్సీ పదవితో గౌరవం కల్పించడంతో పాటూ రాష్ట్ర వ్యాప్తంగా యాదవులకు, బిసి లకు ఉన్నత పదవులు ఇచ్చింది వైసీపినే అన్నారు. రానున్న ఎన్నికలలో వైసీపీ ని బిసిలు, ముఖ్యంగా యాదవులు ఆదరించాలని కోరారు.

## మొదటి రోజు 93 శాతం పల్స్ పోలియో



యర్రగుంట్ల మేజర్ న్యూస్యర్రగుంట్ల పరిధిలోని 30 పల్స్ పోలియో బూతులు బస్టాండు రైల్వే స్టేషన్ నందు పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణం మొత్తం 5342 పిల్లలు 0-5 సంవత్సరాల్లో పిల్లలు ఉండగా, మొదటి రోజు 4988(93%) మంది పోలియో చుక్కలు వేయించుకున్నారు. మిగిలిన పిల్లలకు 4,5 తేదీ లల్లో సర్వే చేసి పోలియో చుక్కలు వేసి 100% పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్, జిల్లా మలేరియా అధికారి మనోరమ బస్టాండు,రైల్వే స్టేషన్ బూతులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్లు జోష్ణ శ్రీనాథ్ రెడ్డి,ప్రియాంక, రూట్ సూపర్వైజర్లు సిహెచ్ఓలు సచివాలయాల ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అట్టహాసంగా జయ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలు...





## వేలాదిమంది అభిమానులతో ర్యాలీ...

ములకలచెరువు,మేజర్ న్యూస్,మార్చి3: ములకలచెరువు మండల కేంద్రంలో ఆదివారం తంబళ్లపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి పుట్టినరోజు వేడుకలు అట్టహాసంగా కనివిని ఎరుగని రీతిలో వేలాదిమంది అభిమానుల మధ్య అట్టహాసంగా జరిగాయి. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి పెద్ద ఎత్తున తమ నాయకుడు జయచంద్ర రెడ్డికి పుట్టినరోజులు శుభాకాంక్షలు అందజేయడానికి వేలాదిగా తరలి రావడంతో ములకలచెరువు పసుపు మయమై జనసంద్రంగా మారింది. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయనకు శుభాకాంక్షలు అందించే క్రమంలో అశేష జనవాహని గజ పూలమాలలు, దుశ్యాలువల రాకతో జయచంద్రారెడ్డి ఉక్కిరిబిక్కిరి అయ్యారు. అనంతరం కె జి యఎన్ కళ్యాణ మండపంలో జయచంద్రారెడ్డి భారీ కేక్ కట్ చేసి అభిమానులకు ఆప్యాయంగా తినిపించడం విశేషం. జయచంద్రారెడ్డికి కేక్ తినిపించడానికి కార్యకర్తలు పోటీలు పడ్డారు. ఈ సందర్భంగా కార్యకర్తలు చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, పవన్ నాయకత్వం వర్ధిల్లాలి, జయచంద్ర రెడ్డిని దీర్ఘాయుష్మాన్ భవ చల్లని దీవెనలతో ఆశీర్వాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడుతూ నా పుట్టినరోజు పండుగకు తరలివచ్చిన అశేష జనవాహిని కి కృతజ్ఞతలు తెలుపుతూ ఈ జన్మకు మీరు ఇచ్చిన అభిమానం గుర్తుంచుకొని మీరుణం తీర్చుకోవడానికి నా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని మీ ఆశీర్వాద బలంతో తంబళ్లపల్లెలో తెలుగుదేశం పార్టీ అఖండ మెజారిటీతో గెలవడం ఖాయమని సీఎంగా చంద్రబాబు నాయుడు నాయకత్వం లో ఆంధ్ర రాష్ట్రం స్వర్ణాంధ్రగా మారడం ఖాయమన్నారు. ములకలచెరువులో భారీ స్కూటర్ ర్యాలీ తంబళ్లపల్లి నియోజకవర్గం లోని ఆరు మండలాల నుండి వేలాదిగా తరలివచ్చిన టిడిపి శ్రేణులు టిడిపి నేత జయచంద్ర రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి టిడిపి, జనసేన నాయకులు తమ పార్టీల జండాలతో భారీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ స్కూటర్ ర్యాలీ టిడిపి కార్యాలయం నుండి హైవే రోడ్డు, పిటిఎం రోడ్, అనంతపురం హైవే రోడ్డు నుండి మదనపల్లి హైవే రోడ్డు లోని కేజీఎన్ కళ్యాణ మండపం వరకు సాగింది. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలు చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కళ్యాణ్ నాయకత్వం, జయ చంద్రారెడ్డి నాయకత్వాలు వర్ధిల్లాలి నినాదాలతో లకలచెరువు ప్రాంతం హోరెత్తింది. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన ఉమ్మడి పార్టీ అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి 50 వేల పైచిలుకు ఓట్లతో ఘన విజయం సాధిస్తున్నాడని ఇందుకు ఈ వేలాది మంది చేస్తున్న స్కూటర్ ర్యాలీ ఓ నిదర్శనం అన్నారు.ఈ అరాచక వైకాపాలనను తరిమికొట్టే ధీటైన నాయకుడు, సమర్థవంతుడు, కార్యకర్తలకు అండగా నిలబడే రాజకీయ దురంధరుడు దాసరి పల్లి జయచంద్రర రెడ్డి రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని అత్యధిక మెజారిటీతో ఆయనను గెలిపించుకుంటామని ఇందుకు ప్రతి టిడిపి, జనసేన,నాయకుడు, కార్యకర్త ఓ వీర సైనికుడిలా పోరాటం చేయాల్సి ఉందన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో జయచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు స్థానిక తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు, క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆరు మండలాలలో ఆయన అభిమానులు భారీ కేకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టి అనంతరం స్థానికంగా గల ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు జయ చంద్ర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పాలు, పండ్లు, రొట్టెలు పంపిణీ తో బాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

# ప్రొద్దుటూరు లో తన ప్రత్యర్థి ఎవరైనా విజయం తనదే- ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: ప్రొద్దుటూరు లో తన ప్రత్యర్థి ఎవరైనా విజయం తనదే అని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక 18వ వార్డు లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో ప్రజల విశ్వాసం వైసీపీ కే వుందన్నారు. టిడిపి ప్రొద్దుటూరు లో నిర్వీర్యమైందని ప్రజలంతా గ్రహించారని, టిడిపి టికెట్ కోసం ప్రొద్దుటూరు నుండి నలుగురు ఆశావాహులు వున్నారని, ఇంతవరకు వారిలో ఎవరు పోటీ చేసేది ఇంకా ఖరారు కాలేదని వివరించారు. అదేవిధంగా టిడిపి, జనసేన తో బిజెపి కి పొత్తు కుదిరితే ఆదినారాయణ రెడ్డి ఇక్కడ పోటీ చేసే అవకాశాలు వున్నాయని ఇటీవల తెలిసిందని, అలా అయినా నష్టం లేదన్నారు. ప్రజలు వైసీపీ కే మద్దతు ఇస్తారని తెలిపారు. ప్రజలు వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని గుర్తించి తనను, జగన్ ను తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, వార్డు కౌన్సిలర్ మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# పోలియో మహమ్మారి నిర్మూలనకు పోలియో చుక్కలే మార్గం

ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్: పోలియో మహమ్మారి నిర్మూలనకు పోలియో చుక్కలే మార్గమని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రొద్దుటూరు పట్టణంలోని రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి 0-5 సంవత్సరాల చిన్నారులకు తప్పనిసరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించి పోలియో మహమ్మారి నిర్మూలనకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రటరీ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, సభ్యులు బాలసుర్యారావు, డాక్టర్ రాజా రామ్మోహన్ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆస్తి తగాదాలతో అన్నదమ్ముల మధ్య ఘర్షణ.. ఒకరు మృతి...

ములకలచెరువు, మేజర్ న్యూస్, మార్చి3: ములకలచెరువు మండలంలోని గాలేటివారిపల్లికి చెందిన అన్నదమ్ములు పూజారి కృష్ణప్ప మరియు శ్రీరాములు మధ్య ఆస్తి తగాదాల కారణంగా శనివారం పూజారి శ్రీరాములు, అతని కొడుకు సురేష్, అతని భార్య శాంతమ్మ లు కృష్ణప్పపై గొడవ చేసి పూజారి శ్రీరాములు చంపాలనే ఉద్దేశ్యంతో తుండు (కట్టె) తీసుకొని కృష్ణప్ప తలపై కొట్టి పై బలమైన రక్తగాయం కావడంతో స్పృహ తప్పి కింద పడిపోయాడు.అతని కొడుకు మరియు బంధువులు ములకలచెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రధమ అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రికి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఘటనపై కృష్ణప్ప కోడలు గీతాంజలి ఫిర్యాదు మేరకు ములకలచెరువు ట్రైనీ డీఎస్పీ ప్రశాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ట్రైని డిఎస్పి తెలిపారు.

## దూదేకుల కళ్యాణ మండపానికి 50 సెంట్లు వితరణ కు ఎమ్మెల్యే రాచమల్లు హామీ

### మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే రాచమల్లు ను కలసిన నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు



ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని నూర్ భాషా దూదేకుల సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. ప్రొద్దుటూరు నియోజకవర్గంలో నూర్ భాషా దూదేకుల కులస్తులు సుమారు 15 వేల మంది ఉన్నారని, దాదాపుగా అన్ని పేద కుటుంబాలని పెళ్లిళ్లు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి వచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి నూర్ భాషా దూదేకుల సంఘం కళ్యాణ మండపానికి 50 సెంట్లు స్థలాన్ని వితరణగా ఇచ్చేందుకు హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లి శివ ప్రసాద్ రెడ్డికి సంఘం పెద్దలు నాయకులు ధన్యవాదాలు తెలుపుతూ ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నూర్ భాషా దూదేకుల సంఘం నాయకులు కుల సభ్యులు సుమారు 500 మంది దాకా పాల్గొన్నారు.

## మండలంలో 96 శాతం పూర్తయిన పల్స్ పోలియో కార్యక్రమం

దువ్వూరు, మేజర్ న్యూస్:దువ్వూరు మండలంలోని అన్ని గ్రామాలలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.అలాగే మండలంలో ప్రభుత్వ లెక్కల ప్రకారం మొత్తం 5788 మంది ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలు వుండగా వారిలో ఆదివారం నిర్వహించిన పల్స్5564 మంది పోలియో కార్యక్రమంలో చిన్నారులకు పోలియో చుక్కలను అందించడం జరిగిందని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ సురేష్ బాబు, డాక్టర్ వికిషిత లుతెలిపారు.ముఖ్యంగా పల్స్ పోలియో కార్యక్రమం లో భాగంగా పలుగ్రామాలను జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ మల్లేష్ పోలియో బూతులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ విజయ్ కుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి రాజగోపాల్ ,సూపర్వైజర్ మేరీ సువర్ణ ,ఏఎన్ఎం లు, సీ హెచ్ ఓ లు,ఆశా వర్కర్లు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్స్ పోలియో చుక్కలు ప్రతి చిన్నారికి అవసరం...డా.రేష్మ బేగం

ములకలచెరువు, మేజర్ న్యూస్, మర్చి 3:ములకలచెరువు మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాండ్, రైల్వే స్టేషన్ ల వద్ద పల్స్ పోలియో సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాల వద్ద డా.రేష్మ బేగం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేసి ప్రారంభించారు. మండలంలో మొత్తం5419మందికి గాను 5272 మందికి 98%పోలియో చుక్కలు వేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో సిహెచ్ఓ
షకీలా బేగం ,సందీప, ఇందిరమ్మ పీహెచ్ఎన్,శాంతమ్మ హెచ్ వి, ఏఎన్ఎంలు శైలజ ,రెడ్డెమ్మ ,గౌసియా, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. తంబళ్లపల్లె మండలంలో ఆదివారం జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగినట్లు కోసువారి పల్లి మెడికల్ ఆఫీసర్ అనుపమ తెలిపారు. ఉదయం తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఇంచార్జ్ ఎంపీడీవో ఆనంద్ కుమార్ పల్స్ పోలియో చుక్కలు చిన్నారికి వేసి కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని 33 పల్స్ పోలియో బూతులలో4727 మంది0 నుండి 5 ఏళ్ల వయసులో చిన్నారులకు గాను 44 78 మందికి పోలియో చుక్కలు వేశారు. అదనంగా బస్టాపుల్లో, జనసంచార కేంద్రాల వద్ద 183 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. మొత్తం 47 18 మంది చిన్నారులకు 99.8 శాతం పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో వైద్య బృందం, అంగన్వాడి కార్యకర్తలు, ఆశ వర్కర్లు తదితరులు పూర్తి సహకారం అందించారు.
ఎద్దమండ్యం మండలంలోని 17 పంచాయతీలో ఆదివారం పల్స్ పొలియే



విజయవంతం అయినది. పల్స్ పోలియో 0 నుండి 5 సంవత్సరం లో పు 4230 మంది పిల్లలు కు 4200 మందికి పోలియోచుక్కలు వేశారు. ఇందుకోసం 30 పొలింగ్ కేంద్రాలు ,1 మొబైల్ కేంద్రం, బస్టాండ్ లో ఒక్కటి ఏర్పాటు చేసినట్లు మెడికల్ ఆఫీసర్ హిమనుల్లా, హరి, సీ హెచ్ ఓ కృష్ణయ్య తెలిపారు. కలిచెర్ల లో ఎంపీపీ పూర్ణచంద్రిక రమేష్, సర్పంచ్ విశ్వనాథ్, పెద్దమండ్యం లో మెడికల్ ఆఫీసర్ హిమనుల్లా పిల్లలు కు పోలియే చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# రెండు చుక్కలతో చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్లు రక్ష...

### - 5 సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించండి...

### - ఈనెల 4, 5 తేదీల్లో జిల్లాలో ఇంటింటికి పల్స్ పోలియో కార్యక్రమం...

### - జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్.



బి కొత్తకోట, మేజర్ న్యూస్ :0-5 సంవత్సరాల లోపు వయస్సు గల చిన్నారులందరికీ రెండు పోలియో చుక్కలు వేయించాలని, చిన్నారి బంగారు భవిష్యత్తుకు నిండు నూరేళ్ల రక్షనకు పోలియో రహిత సమాజానికి కృషి చేద్దాం అని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ పిలుపు నిచ్చారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆదివారం హార్సిలీహిల్స్ లోని ఎమర్జెన్సీ మెడికల్ కేంద్రంలో పిల్లలకు పోలియో చుక్కలు వేసి పల్స్ పోలియో కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నేటి నుంచి మూడు రోజులపాటు చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 1,93,946 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తుందన్నారు. ప్రజల భాగస్వామ్యంతోనే పోలియో నిర్మూలన వంద శాతం సాధ్యం అవుతుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యల ద్వారా దేశ వ్యాప్తంగానే కాకుండా జిల్లాలో కూడా పోలియోను పూర్తి స్థాయిలో నిర్మూలించగలిగామన్నారు. పోలియో వైరస్ మన చుట్టూ లేకపోయినప్పటికీ పక్క దేశాలయిన పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల్లో కొంతవరకు పోలియో ప్రభావం ఉండటం వల్ల ముందస్తుగా ప్రతి ఒక్కబిడ్డను పోలియో నుండి రక్షించుకోవడం మన బాధ్యత అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయాలన్నారు. నిండు జీవితానికి రెండు చుక్కలు అన్న నినాదాన్ని సమాజంలో విస్తృత పరచడంలో జిల్లా ప్రజారోగ్య శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో 46 మొబైల్ పోలింగ్ కేంద్రాలు, 45 ట్రాన్సిట్ పాయింట్లలో 161 రూట్ సూపర్వైజర్ లను వైద్యశాఖ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకుని భవిష్యత్తు తరాలకు సంపూర్ణ ఆరోగ్యకర పౌరులను అందిద్దామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి ఆర్డీవో హరి ప్రసాద్, వైద్యారోగ్య శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నుంచి వైసీపీలోకి పలు కుటుంబాల చేరిక

### ఘన స్వాగతం పలికిన వైసీపీ _ నాయకులు,జోరుగా ఎన్నికల ప్రచారం




చెన్నూరు మేజర్ న్యూస్ : మండలంలోని కొండపేట గ్రామంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్రప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని విడి ఎమ్మెల్యే సమక్షంలో వైసీపీలోకి టీడీపీకి చెందిన పలు కుటుంబాలు చేరారు.వీరికి ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీల్లోకి ఆహ్వానించారు. ఆదివారం కొండపేట గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు,వైసీపీ నాయకులకు స్థానిక వైసీపీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కొండపేట గ్రామంలో ఎన్నికల ప్రచారం డీజే సౌండ్, డప్పు వాయిద్యాల నడుమ జోరుగా సాగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం చేసి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలను వివరిస్తూ మరో సారి జగనన్న ముఖ్యమంత్రిగా చేసుకోవాలని సమయం వచ్చిందని తెలిపారు.అనంతరం కొండపేటలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడ చూసినా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలను చూసి ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలులో ఎక్కడ కూడా కులమతాలకు, పార్టీలకు తావు లేకుండా అర్హులు అయితే చాలు ప్రతి ఒక్కరికి వారి వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల మానిఫెస్టోలో చెప్పిన విధంగా అన్ని అమలు చేసి నా ప్రభుత్వంలో మేలు జరిగితేనే నన్ను తిరిగి ఆశీర్వదించండి అని అడిగిన ఏకైక నాయకుడు సీయం జగన్మోహన్ రెడ్డి అన్నారు.దివంగత నేత రాజశేఖర్ రెడ్డి హయాంలో గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా కొండపేట బ్రిడ్జిని 18 కోట్ల రూపాయలతో శాంక్షన్ చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా చెన్నూరు చెక్కెర కార్మాగారంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. తండ్రికి మించిన తనయుడుగా జగన్మోహన్ రెడ్డి చక్కెర ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు 16 కోట్ల రూపాయలు అరియస్ ఇవ్వడం జరిగిందన్నారు.దేశంలో మీ కుటుంబానికి మంచి జరిగితేనే నన్ను ఆశీర్వదించండి అనే ఏకైక నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీ తీసుకురావాలని కోరారు.పార్టీలో చేరిన వారందరూ కూడా పార్టీ విధి విధానాలు నచ్చి పార్టీలో చేరుతున్నారన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి,ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,మండల కన్వీనర్ జి.ఎన్.భాస్కర్ రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వి.ఎస్.ఆర్,ఎంపిటిసి దుంప నాగిరెడ్డి,సర్పంచ్ తుంగా చంద్రశేఖర్ యాదవ్,వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ముదిరెడ్డి సుబ్బారెడ్డి,సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి,చిన్న పరిశ్రమల శాఖ డైరెక్టర్ సుబ్బారెడ్డి,గుమ్మల మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ సుదర్శన్ రెడ్డి,యువనాయకుడు పీసీ కేశవ రెడ్డి,ప్రదీప్ కుమార్ రెడ్డి, నిత్య పూజయ్య,కిరణ్,ఎర్రసాని నిరంజన్ రెడ్డి,సాధక్ అలీ,జుమన్,కొండపేట వైయస్సార్ సిపి నాయకులు మాజీ ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి, ఓబుల్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి, నరసింహారెడ్డి,నాగిరెడ్డి, గంగులయ్య,షరీఫ్, వెంకటసుబ్బయ్య,చలపతి

# అభివృద్ధిలో జగనన్న రూటే సెపరేటు,,,





## 1.62 కోట్లతో అక్కాయ పల్లి పార్క్ అభివృద్ధి,,

## 16 లక్షల ఎం సి ఏ పి నిధులతో

## అభివృద్ధి చేసిన అక్కాయ పల్లి ప్లాజా,,,

## 41 లక్షల మున్సిపల్ నిధులతో శాస్త్రి నగర్ పార్క్ల

## ప్రారంభోత్సవం.

## కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి,,,

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్** గతంలో ఎక్కడ, ఎప్పుడు లేనివిధంగా రాష్ట్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతోందని కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నారు. ఆదివారం కార్పొరేటర్ పాకా సురేష్ ఆధ్వర్యంలో స్థానిక అక్కయపల్లెలోని అక్కాయ పల్లె పార్కు, అక్కాయ పల్లి ప్లాజా, శాస్త్రి నగర్ పార్కులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలతో కలిసి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ అక్కాయ్య పల్లి డివిజన్ కు సంబంధించి దాదాపు 2 కోట్ల తో నిర్మించిన పార్కు సుందరీకరణ అన్నీ కూడా ప్రస్తుతం ప్రారంభించడం జరిగిందని అందరూ గమనించవలసిందిగా మనవి చేస్తున్నానని చెప్పారు. గత ఐదు సంవత్సరాలలో జగనన్న ప్రభుత్వంలో కడప నగరాభివృద్ధి విషయంలో కోవిడ్ లో రెండు సంవత్సరాలు విలువైన సమయాన్ని కోల్పోవడం జరిగిందని, ఎన్నో ఇబ్బందులు పడినప్పటికీ మూడు సంవత్సరాలే అయినా ఈ మూడు సంవత్సరాల లో ఏ విధంగా అభివృద్ధి చెందిందో ఒక్కసారి గమనించాలని అన్నారు. అంతకుముందు గత ప్రభుత్వంలో నగరానికి సంబంధించి 14వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ గ్రాంటు తప్ప అభివృద్ధి చేయడానికి ఒక్క రూపాయి కూడా నిధులు ఉండేవి కాదని అన్నారు. జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత వందలాది కోట్ల రూపాయలు నిధులు ఇచ్చి పెద్ద ఎత్తున రోడ్డు విస్తరణలు, సుందరీ కరణ, కూడలుల సుందరీ కరణ, అవసరమైన చోట్ల డ్రైన్ నిర్మాణాలు ఇలాంటి మంచి అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఇటీవల కడప నగరానికి సంబంధించి కాంప్రహెన్సివ్ వాటర్ పైప్ లైన్స్ కు దాదాపు రూ.400 కోట్లు మంజూరు అయిందని, టెండర్స్ కూడా పూర్తి అయినవని పనులు కూడా ప్రారంభం కానున్నాయని ప్రతి ఇంటికి కూడా నీటి కొళాయి ఇచ్చే కార్యక్రమం కూడా జరుగుతుందన్నారు. ఇంత పెద్ద ఎత్తున మంచి జరుగుతున్న పరిస్థితిని ప్రతి ఒక్కరు కూడా గమనించాలని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యపరమైన విషయంలో అప్పటి దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వారు రిమ్స్, జి జి హెచ్ లను నిర్మిస్తే జగనన్న ప్రభుత్వంలో అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరములోనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సైకియాట్రిక్ సెంటర్, క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ కూడా శంకుస్థాపనలు చేసి ఇటీవలే రెండు, మూడు మాసాల క్రితం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభోత్సవం కూడా చేయడం జరిగిందన్నారు. కడప నగరంలోనే మెరుగైన వైద్య సేవలు ఇక్కడే అందుబాటులోకి వచ్చే పరిస్థితి ఉందని అన్నారు. ఒక్క క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ మిషనరీకే రూ.100 కోట్లకు పైగా జగనన్న ప్రభుత్వం వెచ్చిస్తా ఉందని ఈ విషయాన్ని గమనించాలని, మంచి నాణ్యమైన వైద్య పరీక్షలు, మెరుగైన వైద్యం సదుపాయాలను కడప నగరానికి రావడం ప్రభుత్వం చేస్తున్న కృషిని ప్రతి ఒక్కరు గమనించాలని మనవి చేస్తున్నానని, ఈ అక్కాయ్య పల్లె డివిజన్ పార్కు ప్రారంభించడం జరిగిందని గతంలో గత ప్రభుత్వం ఈ పార్కు అభివృద్ధి విస్మరించిందన్నారు. జగనన్న ప్రభుత్వం

ఈ పార్కును అభివృద్ధి చేసి ప్రజలకు అంకితం చేయడం జరిగిందని అన్నారు.

తొలుత అక్కాయపల్లెలోని అక్కాయ పల్లె పార్కు, అక్కాయపల్లి ప్లాజా, శాస్త్రి నగర్ పార్కులను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలతో కలిసి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి శిలాఫలకాలను ఆవిష్కరించి, రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం జిమ్ చేయడానికి ప్రత్యేక పరికరాలను, పజిల్ గేమ్, ఆక్యుపంచర్ పాత్ వే, వాకింగ్ చేయడానికి నడకదారులు, ఆహ్లాదకరమైన వాతావరణంలో గడిపేందుకు పచ్చని గడ్డి, విరివిగా మొక్కలు, రాత్రిపూట వెలుతురు కోసం హైమాస్ లైట్లు, రంగురంగుల దీపాలంకరణ, పార్కు చుట్టూ సరికొత్తగా ఇనుప ఫ్రేమ్ తో ప్రహరీ ఏర్పాటు తదితరాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, నగర మేయర్ కే సురేష్ బాబు, కమలాపురం ఎమ్మెల్యే పి రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎం రామచంద్రారెడ్డిలతో కలిసి కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్, స్థానిక కార్పొరేటర్ పాకా సురేష్ తోపాటు ఇతర కార్పొరేటర్లు, నాయకులు, నాయకురాళ్లు, మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సగం ధరకే బంగారం అంటూ బడా మోసం

## రూ 18 లక్షలు కాజేసిన కేటుగాళ్ళు అరెస్ట్

**రాజంపేట టౌన్ మేజర్ న్యూస్ :**నమ్మితే అరచేతిలో వైకుంఠం చూపించే మోసగాళ్లకు సమాజంలో కొరత లేదు. సగం ధరకే మేలిమి బంగారం తీపిస్తామంటూ మాయ మాటలు చెప్పి రూ 18 లక్షలు కాజేసి ఉడాయించిన కేటుగాళ్లను ఓబులవారిపల్లె పోలీసులు అరెస్టు చేసి వివరాలు వెల్లడించారు. ఆదివారం డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి వి.ఎన్.కె చైతన్య పాత్రికేయుల సమావేశంలో ఈ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబులవారిపల్లె మండలం, ఎల్లాయపల్లె గ్రామానికి చెందిన చేకూరి రమణయ్యతో మదనపల్లె వద్ద ఓ గ్రామానికి చెందిన పర్వతాల సురేంద్ర, ముంతాల వెంకటేష్, మాచం రెడ్డప్ప అనే వ్యక్తులు పరిచయం పెంచుకొని సగం ధర, అంతకంటే తక్కువ ధరకే మేలిమి బంగారం ఇప్పిస్తామంటూ నమ్మబలికి రమణయ్య వద్ద రూ 18 లక్షలు తీసుకొని ఉడాయించారని తెలిపారు. ఈ విషయమై ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకుని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రైల్వే కోడూరు సిఐ సురేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. వారి వద్ద నుంచి రూ 14 లక్షలు నగదు స్వాదీనం చేసుకోవడం జరిగిందని,



ముద్దాయిలను రైల్వే కోడూరు జ్యుడీషియల్ కోర్టులో జడ్జి ముందు హాజరు పరచనున్నట్లు తెలియజేశారు. ఈ ముద్దాయిలపై గతంలో 2016, 17 సంవత్సరంలో శ్రీకాళహస్తి పోలీస్ స్టేషన్ నందు రెండు కేసులు, పీలేరులో ఒక కేసు నమోదయి ఉందని అన్నారు. వీరు గుప్త నిధులు తవ్వకాల పేరిట అనేక మోసాలకు పాల్పడుతూ ఉండేవారని అన్నారు. ప్రజలు అత్యాశకు వెళ్లి ఇలాంటి కేటుగాళ్ల వద్ద మోసపోవద్దని సూచించారు. ప్రజలు ఎవరైనా ఇలాంటి కేటుగాళ్ల వలలో చిక్కుకొని మోసపోయి ఉంటే ధైర్యంగా ముందుకు వచ్చి పోలీస్ స్టేషన్లో తెలియపరచాలని, వారికి తప్పకుండా తమ వంతు న్యాయం చేయగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు సిఐ సురేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో ప్రతి సమస్యకు పరిష్కారం,,



**కడప,ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** బీజీవితంలో సమస్యలు చుట్టుముట్టినప్పుడు వాటిని పరిష్కరించే ఆలోచన చేస్తే తప్పక మార్గం కనిపిస్తుందని యోగి వేమన విశ్వవిద్యాలయం సైకాలజీ శాఖ అసోసియేట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె లలిత పేర్కొన్నారు. పెండ్లిమర్రి మండలంలోని వేలూరుపాడు గ్రామంలో ఆదివారం వై వి యు

ఎన్ఎస్ఎస్ యూనిట్ -7 ప్రోగ్రాం ఆధ్వర్యంలో వారం రోజుల ప్రత్యేక శిబిరంలో ఆత్మహత్యల నివారణ - అవగాహన " కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి రైతులు, వృద్ధులు, మహిళలు,యువకులను కలిసి ఆత్మహత్యల నివారణ పై చైతన్య కలిగించారు. జీవితం విలువ, ప్రాముఖ్యత ని గుర్తుచేశారు. ఎన్ఎస్ఎస్ శిబిరంలో పోలియో చుక్కలుయోగి వేమన యూనివర్సిటీ నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ శిబిరంలో చిన్నారులకు పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టారు. రేపటి చిన్నారుల భవితకు పోలియో చుక్కలు అత్యావశ్యకతమని డాక్టర్ లలిత వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్లు, బయో టెక్నాలజీ , సైకాలజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మైనార్టీ సేవలకు అంకితమై పని చేస్తా,,

## వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి,,



రైల్వే కోడూరు ,మేజర్ న్యూస్ రైల్వే కోడూరు పట్టణంలోని మైనార్టీల సమస్యల పట్ల నిక్కచ్చిగా పనిచేస్తానని మండల ఉపాధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలో ఉన్న మైనార్టీలు ఘనంగా రామిరెడ్డి ధ్వజారెడ్డిని గజమాలతో సన్మానించారు. అదేవిధంగా రాఘవరాజుపురంలో స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ను మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఆయన అన్నారు. రానున్న ఎన్నికల పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి సేవలను అందిస్తానని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు సహకారంతో మైనార్టీలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ముజీబ్, మస్తాన్, షఫీ, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు..

## నిండు జీవితానికి రెండే చుక్కలు- ఎమ్మెల్యే కొరముట్ల..



రైల్వే కోడూర్,మేజర్ న్యూస్నిండు జీవితానికి చిన్నారులకు రెండు చుక్కలే ముఖ్యమని రైల్వే కోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. ఆదివారం రైల్వే కోడూరు పట్టణంలోని పంచాయతీ కార్యాలయం నందు ఉపసర్పంచి తోట శివసాయి ఆధ్వర్యంలో పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం మొత్తం పోలియో మహమ్మారి నుండి రక్షణ పొందేందుకు రెండు చుక్కలే ముఖ్యమని ఆయన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా పోలియో నిర్మూలనను చేపట్టేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని ప్రతి తల్లి వారి బిడ్డల కోసం ఐదు సంవత్సరాలలోపుల చిన్నారులకు చుక్కలను వేపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, వాలంటరీలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు..